# భీంగల్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నిరహార దీక్షకు పోలీసుల నో పర్మిషన్

## వేల్పూర్‌లో మాజీ మంత్రి గృహ నిర్బంధం

## తన నివాసంలో నిరహార దీక్ష ప్రారంభించిన వేముల







వేల్పూర్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లాలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నిరహార దీక్షకు పోలీసులు అనుమతించలేదు. భీంగల్ లో 100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, భీంగల్ బస్ డిపో పెండింగ్ పనులు పూర్తి చేయాలని, 12 కోట్ల చేపట్టిన రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే భీంగల్ లో చేయాల్సిన నిరాహార దీక్ష కు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం ఉదయం ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ లోని తన ఇంట్లో గృహ నిర్బంధం చేశారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను భీంగల్ వెల్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దానితో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ లో తన ఇంటి వద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.... తాను ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ప్రజాస్వామ్య బద్ధం గా ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం నిరాహార దీక్ష చేపడుతాను అంటే అడ్డుకోవడం దారుణమన్నారు. తాను మంత్రి గా ఉన్నప్పుడు భీంగల్ లో 70 శాతం పూర్తి అయిన పనులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గుర్తై పూర్తి కాకుండా ఆగిపోయిన పెండింగ్ పనుల పూర్తి కోసం నిరాహార దీక్ష ను అడ్డుకోవడం దారుణం అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరడంతో ప్రభుత్వం ఎందుకు భయపడుతుందో అర్ధం కావడం లేదని అన్నారు. నా నిరహార దిక్షభగ్నం చేసేందుకు వేల్పూర్ లో నా నివాసాన్ని చుట్టుముట్టిన పోలీసులు, నాయకులను కార్యకర్తలను అడ్డుకున్నారు. నా గొంతు నొక్కే ప్రయత్నం నిరశిస్తున్నాను.

నేను ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన నేను శాంతియుతంగా నిరహార దిక్ష చేస్తుంటే అడ్డుకున్న ఇంట్లో నైనా, పోలీస్ స్టేషన్ లో ఐనా లేదా అరెస్ట్ చేసి జైల్లో వేసిన నిరహార దీక్ష కొనసాగిస్తాను అన్నారు.

అహింస యుతంగా చేస్తున్న నిరహార దిక్ష కోసం ఏర్పాటు చేసిన టెంట్ ని తీసి వేయడం, ఫ్లెక్సీలు తొలిగించి ప్రభుత్వం దిక్షను అడ్డుకోవడంపై ప్రశ్నిస్తానని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మద్దతు తెలుపాలని వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు.

వేముల ప్రశాంత్ రెడ్డి దీక్షకు మద్దతు తెలుపడానికి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారు. మొత్తం వేల్పూర్ ను దిగ్బంధం చేశారు. భీంగల్ బల్దియాల పరిధిలో డెవలప్ మెంట్ పనుల కోసం జరిగిన ఒక రోజు నిరాహార దీక్షను మాజీ కార్పొరేషన్ చైర్మన్, చేయుత ఫౌండషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్ దీక్ష కు సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి ఎమ్మెల్యే వేముల దీక్ష విరమింపజేశారు... దీక్షకు వచ్చి మహిళలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలియజేశారు.

## చాకచక్యంగా వ్యవహరించి చోరీ కేసులు ఛేధించిన బీబీపేట్ పోలీసులు

### టాటా ఎస్ డిజె సౌండ్ సామాగ్రి స్వాధీనం

### ముగ్గురు నిందితుల అరెస్టు-ఎస్పీ అభినందన


బతుకమ్మ బీబీపేట్: బీబీపేట్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి తుజల్ పూర్ గ్రామంలో జరిగిన చోరీ కేసును వేగంగా చేదించారు.పోలీసుల కథనం ప్రకారం.. తుజ్జల్ పూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు టాటా ఏస్ వాహనంతో పాటు డిజె సౌండ్ సామాగ్రిని చోరీ చేశారు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బీబీపేట్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు సీసీ కెమెరాలు ఆధారంగా సమాచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు వారి నుంచి చోరీకి గురైన టాటా ఏస్ వాహనం డీజే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రిమాండ్ కు తరలించారు. తక్కువ సమయంలోనే కేసును చేదించి బాధితుడికి న్యాయం చేశామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కేసును సమర్ధవంతంగా చేదించిన బిబిపేట్ పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ రాజచంద్ర అభినందించారు ఇలాంటి చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పోలీసుల విధులను నిరోధించిన నలుగురికి మూడేళ్ల కఠిన జైలు శిక్షలు

### నేర పూరిత బలప్రయోగం చేసినందుకు ఏడాది కఠిన జైలుశిక్ష

### నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పు



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నలుగురు యువకులు వేలపాల లేకుండా మద్యం తాగుతు క్రైమ్ బీట్ పోలీసుల కంటపడటంతో ఇక్కడేం చేస్తున్నారు అని వారు ప్రశ్నించడంతో మద్యం మత్తులో ఆ నలుగురు యువకులు పోలీసుల విధులను నిరోధించి, నేరపూరిత చర్యలకు పాల్పడం... చివరికి కోర్టుచే జైలుశిక్షకు కావడం,నాలుగు వేల చొప్పున జరిమానా చెలించి, తాత్కాలికంగా జైలుశిక్ష సస్పెండ్ చేయించుకొని బతుకు జీవుడా అంటు బయటపడ్డ యువకుల నిజజీవిత కథ ఇది.నలుగురు ఇరవై, ముప్పై ఏళ్లవారే దీని అంతటికి కారణం మధ్యమే.అతి మధ్యం అనర్ధదాయకం అనే నానుడి నిజమే కదా... ఇగ కేసు వివరాలలోకి వెలదామా...నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం డొంకల్ శివారు ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన రాజస్తాన్ దాబా లో కొంతమంది వ్యక్తులు ఉండటం గమనించి అక్కడికి వెళ్లిన క్రైమ్ బీట్ చేస్తూ బైక్ పైన 23జూన్, 2025 న తిరిగి తిరిగి అక్కడికి అర్ధరాత్రి ఒంటిగంటకు వెల్లిన పోలీస్ కానిస్టేబుల్ లు తోపారపు వినయ్, షౌకత్ అలీ. అక్కడ నలుగురు యువకులను" మీరిక్కడ ఎందుకు ఉన్నారు.. ఏమ్ చేస్తున్నారు".. అని అడగడంతో తాగిన మైకంలో ఉన్న వారు "మీరెవరు మమ్మల్ని అడగటానికి "అని ఎదురు ప్రశ్నించడంతో మేము పోలీసులం అని చెప్పడంతో "పోలీసులు అయితే మాకేంటి "అంటు భూతుమాటలు తిడుతు పోలీసుల విధులకు ఆటంకం కల్పించారు. షౌకత్ అలీ రెయిన్ కోట్ ను చించివేసి ఇద్దరు కానిస్టేబుల్ లను కిందపడేసి చాతిపై కాళ్ళతో తన్ని, ఇద్దరు ఒక కానిస్టేబుల్ ను పట్టుకొనగా మరో ఇద్దరు బండరాయి, కట్టేతో కొట్టి హత్యయత్నం చేసేందుకు ప్రయత్నించగా దాబా యజమానులైన హరీరామ్, నారాయణ రామే లు అడ్డుపడి రక్షించినారనే నేర ఆరోపణలతో కూడీన చార్జీషీట్ ను నేరానికి పాల్పడిన వారు మోర్తాడ్ గ్రామానికి చెందిన దాల్మల్క భూపతి, నూతికట్టు శివ కుమార్, నూతికట్టు శ్రీవర్ధన్, తోపారపు శశి శేఖర్ లని పేర్కొంటూ నేర విచారణ అధికారి కోర్టులో దాఖలు చేశారు.అభియోగ పత్రం అదారంగా కోర్టు నేర న్యాయ విచారణ నిర్వహించగా సాక్షులు కోర్టులో ఇచ్చిన వాంగ్మూలం, ధ్రువీకరించున్న పత్రాలు, వస్తుగత సాక్ష్యాలైన స్టోన్, స్టిక్ లను మార్క్ చేసిన పిదప రెండు నేరాలలో నేర నిరూపణ నిర్ధారణ అయినట్లు కోర్టు తెలిపింది.ముద్దాయిలు నలుగురు భూపతి, శివ కుమార్, శ్రీవర్ధన్, శశి శేఖర్ లపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 121(1) ఉద్యోగి విధులను నిరోదించడం గాపరచడం ప్రకారం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా, సెక్షన్ 132 నేరపూరిత బలప్రయోగం ప్రకారం ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విదిస్తూ అదనపు సెషన్స్ జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు.నలుగురిపై హత్యయత్నం, పబ్లిక్ న్యూసెన్ నేరారోపణలు రుజువు కాలేదని కోర్టు పేర్కొన్నది.ముద్దాయిల తరపున న్యాయవాదుల అభ్యర్ధన మేరకు కోర్టు తీర్పును హైకోర్టులో అప్పీలు దాఖలు చేస్తామని అందుకుగాను శిక్షలపై తాత్కాలిక సస్పెండ్ చేయాలని కోరడంతో తాత్కాలిక ఉపశమనం కలిగిస్తూ వారిని విడుదల చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు విధించిన జరిమానాను ముద్దాయిలు చెల్లించడంతో ఇద్దరు వ్యక్తుల పూచికత్తుతో పాటు వ్యక్తిగత బాండ్ స్వీకరించిన కోర్టు వారిని విడుదల చేసింది. హైకోర్టు నుండి ముప్పై రోజులలోపు అదనపు సెషన్స్ కోర్టు తీర్పుపై తాత్కాలిక సస్పెండ్ ఉత్తర్వులు తీసుకురావడానికి చట్టం అవకాశం కల్పిస్తోంది.

## నకిలీ కరెన్సీ చలామణి ముఠా గుట్టురట్టు

### ఇద్దరు అరెస్ట్, 8 మందిపై కేసు నమోదు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ నగరంలోని 5 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ చలామణి జరుగుతోందనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. ఈ ఆపరేషన్‌ను 5 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సునీల్ ఆధ్వర్యంలో నాగారం చౌరస్తా వద్ద బుధవారం చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒక మోటార్ సైకిల్‌పై వస్తున్న షేక్ కైసర్ (తండ్రి: షేక్ హైదర్) మరియు రమేష్ గౌడ్‌ను పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. షేక్ కైసర్ వద్ద నకిలీ రూ.500 నోట్లతో పాటు రూ.1,65,000 విలువైన అసలు నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, రబ్బర్ బ్యాండ్లు, కవర్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా రమేష్ గౌడ్ వద్ద ఖాళీ సిమ్ కార్డ్ పౌచులు, రూ.5,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ నకిలీ కరెన్సీ చలామణి వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన షేక్ కైసర్, రమేష్ గౌడ్‌లపై చట్టపరమైన చర్యలు పూర్తి చేసి బుధవారం కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.